

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శుక్రవారం 6 మార్చి 2026 పేజీలు 8


# పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**- డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి**

**- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



**నాగర్‌కర్నూల్,సూర్య న్యూస్:** అసంపూర్తిగా మిగిలిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పనులను పూర్తిచేసి, వెంటనే ప్రభుత్వానికి అప్పజెప్పాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. నాగర్ కర్నూల్ మండల పరిధిలోని వనపట్ల, గన్యాగుల, పెద్ద ముద్దునూరు గ్రామాల్లో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను గురువారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇళ్ల వద్ద మిగిలి ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి పనుల పురోగతిని సమీక్షించిన కలెక్టర్, పెండింగ్ పనులన్నింటినీ వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు సంబంధించిన పెయింటింగ్, ఎలక్ట్రికల్, డ్రైనేజీ వంటి పనులను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులైన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పిడి హౌసింగ్ సంగప్ప, నాగర్ కర్నూల్ ఎంపీడీవో, ఆయా గ్రామాల సర్పంచులు, తదితరులు ఉన్నారు.



# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలి

**- మండల అభివృద్ధి అధికారి పద్మావతమ్మ**



**ఉండవల్లి సూర్యన్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రజాపాలన ప్రగతిప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని అల్లంపూర్ మండల అభివృద్ధి అధికారి పద్మావతమ్మ అన్నారు. అల్లంపూర్ మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి పంచాయతీ కార్యదర్శులతో సమావేశ నిర్వహించారు. ఈసందర్భంగావారు మాట్లాడుతూ శుక్రవారం నాడు గ్రామాల్లో సమావేశాన్ని నిర్వహించి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అంశాలపై సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవాలని వారు కోరారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నోడల్ అధికారి హాజరయ్యారు. నేటి నుంచి మండల స్థాయి అధికారుల పర్యవేక్షణతో పంచాయతీ పరిధిలో సమావేశంలో హాజరై చేసిన అభివృద్ధి అంశాలు చేయబోతున్న అంశాలపై ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉన్నదని వారు తెలిపారు. రాష్ట్ర ఉన్నత అధికారుల పర్యవేక్షణ కూడా ఉంటుందని తెలిపారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పథకాలపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రభాకర్ మండల విద్యాశాఖ అధికారి అశోక్ వ్యవసాయ అధికారి నాగార్జున రెడ్డి. ఎస్సై రామకృష్ణ మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత హామీలతో నిధులు స్వాహా

**- చెప్పిందొకటి.. చేస్తున్నదొకటి..**

**- వింజమూరు సర్పంచ్ నిర్వాకం**

**మహబూబ్‌నగర్ బ్యూరో, సూర్యన్యూస్:** గ్రామపంచాయితీ సర్పంచ్ ఎన్నికల్లో సొంత ఎజెండాతో బరిలోకి దిగి గెలిచిన బిఆర్ఎస్ సర్పంచ్ తీరా తన ఉచిత హామీని పక్కన పెట్టి గ్రామ పంచాయితీ నిధులు వాడుకుంటున్నారు. ఎన్నికల్లో గెలిపిస్తే సొంత డబ్బులతో గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతానని అప్పుడు చెప్పిందొకటి, ఇప్పుడు చేస్తున్నది మరోట అంటూ ప్రతిపక్షాలు, గ్రామస్తులు విచారం వ్యక్తం చేస్తున్నారు. కోయిల్‌కొండ మండలం, వింజమూరు గ్రామంలో ఇటీవల జరిగి గ్రామ పంచాయితీ సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన మణెమ్మ భర్త కుమ్మరి రాములు బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన ప్రజాప్రతినిధిగా కొనసాగుతున్నారు. వీధిలైట్లు పనిచేయకపోతే 24 గంటలలోగా రీప్లేస్‌మెంట్ చేయిస్తానని, మోటార్లు, పైప్‌లైన్లు, బోర్లు మరమ్మతులు చేసి నీటి సరఫరా ఎద్దడి లేకుండా చేస్తానని, డ్రైనేజీ నిర్మాణం పనులు చేస్తానని ఈ పనులన్నిటినీ తన సొంత డబ్బులతో వేయిస్తానని ఏజెండాలో పేర్కొన్నారు. అయితే ఎక్కడా కూడా సొంత డబ్బులు పెట్టుకోకుండా గ్రామ పంచాయితీ నిధులు వాడుకుంటూ అభివృద్ధి పనుల పేరిట పెద్దఎత్తున నిధులను స్వాహా చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విధంగా ప్రజలకు బురిడి కొట్టించారని ప్రతిపక్షనేతలు విమర్శిస్తున్నాయి. ఈ విషయమై వివరణ కోరేందుకు ప్రయత్నించగా సర్పంచ్ అందుబాటులోకి రాకపోవడం విశేషం.

# జిల్లాలో 99 రోజుల ఆరోగ్య మిషన్‌కు శ్రీకారం

**- మార్చి 6 నుంచి జిల్లాలో ఆరోగ్య మిషన్ కార్యక్రమాలు**

**- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు**

**- బాలికలకు హెచ్పివి టీకా... 30 ఏళ్లు పైబడిన వారికి స్క్రీనింగ్**

**- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె. రవికుమార్**



**నాగర్‌కర్నూల్, రూరల్, సూర్యన్యూస్:** జిల్లాలో మార్చి 6 నుంచి జూన్ 12 వరకు నిర్వహించనున్న ఆరోగ్య మిషన్-99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పగడ్బందీగా అమలు చేయాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.రవికుమార్ సూచించారు. గురువారంనాగర్‌కర్నూల్‌జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా వైద్యఆరోగ్యశాఖకార్యాలయంలో ప్రోగ్రాంఅధికారులు, డిప్యూటీ డీఎంహెచ్వోలు, వైద్యాధికారులు, పర్యవేక్షణ సిబ్బందితో సమావేశం నిర్వహించారు.

***ప్రత్యేక వైద్య శిబిరాలు..*** మార్చి 6 నుంచి 31 వరకు మాతా-శిశు సంరక్షణ, కౌమారుల మరియు వయోవృద్ధుల ఆరోగ్య సంరక్షణపై జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో స్పెషలిస్ట్ వైద్య నిపుణులతో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిబిరాల్లో స్త్రీరోగ నిపుణులు, చిన్నపిల్లల వైద్యులు, ఎముకల వైద్యులు, దంత వైద్యులు, కంటి వైద్యులు, జనరల్ మెడిసిన్ నిపుణుల సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు.

***ప్రజల సహకారం తీసుకోవాలి..*** గ్రామాల నుంచి ప్రజలను ఈ వైద్య శిబిరాలకు తరలించి సేవలు పొందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక బృందాల సహకారం తీసుకోవాలని తెలిపారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు.

***బాలికలకు హెచ్పివి టీకా..*** మార్చి 8న జిల్లా కేంద్ర ఆసుపత్రి మరియు తాలూకా ఆసుపత్రుల్లో 14 సంవత్సరాల బాలికలకు గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణకు హెచ్పివి టీకాకరణ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు.

***అసాంక్రమిక వ్యాధుల స్క్రీనింగ్..*** ఏప్రిల్ 1 నుంచి 15 వరకు 30 సంవత్సరాల పైబడిన వారికి రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, బ్రెస్ట్ మరియు సర్వైకల్ క్యాన్సర్ వంటి అసాంక్రమిక వ్యాధుల స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

***అవగాహన కార్యక్రమాలు..*** ఏప్రిల్ 16 నుంచి మే 15 వరకు గ్రామాల్లో క్షయవ్యాధి నిర్ధారణ శిబిరాలు, హెచ్ఐవి స్క్రీనింగ్ పరీక్షలు, అంటువ్యాధుల నివారణ మరియు వడదెబ్బ నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యాచరణ ప్రణాళిక ప్రకారం ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని డీఎంహెచ్వో డా. కె. రవికుమార్ సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ రఫీక్, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ కృష్ణమోహన్, డిప్యూటీ డీఎంహెచ్వోలు డాక్టర్ భరత్ కుమార్ రెడ్డి, డాక్టర్ భీమా నాయక్, డాక్టర్ తారా సింగ్, ఉపజిల్లా మాస్ మీడియా అధికారి రాజగోపాల చారి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆర్‌బీఎస్‌కే వైద్యాధికారులు, ఎంపీహెచ్‌ఈఓలు విజయ్ కుమార్, కోట్ల నిరంజన్, సీహెచ్‌ఓ మిన్హాజ్, డీపీఎంఓ మధుమోహన్, డీడీఎం సందీప్, పర్యవేక్షణ సిబ్బంది ఎస్‌పీఎస్ ఆరిఫ్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు



**గద్వాల సూర్యన్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్గా బాధ్యతలు తీసుకున్న రిజ్వాన్ భాషా షేక్ ని గురువారం మర్యాదపూర్వకంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ తరపున అధ్యక్షులు లక్ష్మీరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆర్ చక్రధర్, అసోసియేట్ ప్రెసిడెంట్ బాలకిషన్ రావ్, కోశాధికారి బీసీ రెడ్డి, కార్యదర్శి కృష్ణారెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి వీర వసంతరాయుడు, మహేష్ ఉపాధ్యక్షులు, వెంకటనారాయణ ప్రచార కార్యదర్శి తదితరులు కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వారు జిల్లా కలెక్టర్ ను కోరగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. అనంతరం ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల నూతన డైరీని జిల్లా కలెక్టర్ కు అందజేశారు.

## ఎయిడ్స్ పై పోస్టర్ మేళా ప్రజెంటేషన్ నిర్వహణ



**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్:** రోజు రోజుకు మహమ్మారిల విస్తరిస్తున్న ఎయిడ్స్ పై విద్యార్థులకు ఉపాధ్యాయులు ద్వారా సమాజానికి అవగాహన కలిగించుటకు గురువారం విద్యాశాఖ మరియు వైద్య ఆరోగ్యశాఖ సమక్షంలో ప్రభుత్వ డైట్ కాలేజ్ మెట్టుగడ్డ మహబూబ్నగర్లో ఎన్నిక చేయబడ్డ మహబూబ్నగర్ జిల్లాలోని 84 పాఠశాలల విద్యార్థులకు ఎయిడ్స్ పై పోస్టర్ మేళా ప్రజెంటేషన్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ జిల్లా డిఈఓ ప్రవీణ్ కుమార్, ఎస్‌సిఈఆర్టీ రిజిస్ట్రార్ మధుసూదన్ రెడ్డి, అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్ రాజు, డైట్ కాలేజ్ ప్రిన్సిపల్ మినాజుద్దీన్, ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్, సీఎంఓ సుధాకర్ రెడ్డి, డీఎస్ఓ షంషీర్, వివిధ పాఠశాలల జీవశాస్త్ర ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మొదటి, ద్వితీయ,తృతీయ, బహుమతులు వరుసగా, కల్పన కేజీబీవీ హన్వాడ, నందిని జడ్పిహెచ్ఎస్ ఏదిరా, బద్రీనాథ్ జడ్పిహెచ్ఎస్ బాలుర మహమ్మదాబాద్ చక్కటి పోస్టర్ ప్రజెంటేషన్ చేసి బహుమతులను కైవసం చేసుకున్నారు.

## పంచాయతీ భవన నిర్మాణ పనులు ప్రారంభించిన మేకలి వెంకటమ్మ హనుమంతు



**దామరగిద్ద సూర్య న్యూస్:** మండల పరిధిలోని వత్తు గుండ్ల గ్రామంలో గురువారం గ్రామ సర్పంచ్ మేకలి వెంకటమ్మ హనుమంతు ఆధ్వర్యంలో నూతన గ్రామపం చాయతీ భవన నిర్మాణ పనులు ప్రారంభించి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని అలాగే గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ ,వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**మిడ్జిల్ సూర్యన్యూస్:** మండలంలోని చిల్వేర్ గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి విధులు నిర్వహించి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. వీరిలో జిల్లా విద్యా అధికారిగా మైత్రి, మండలవిద్యా అధికారిగా శ్రీజ, ప్రధానోపాధ్యాయురా లుగా అశ్విని లు బాధ్యతలు నిర్వర్తించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ నాగరాజు గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ఉత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థులను ప్రశంసించారు. ప్రధానోపాధ్యాయురాలు శ్యామల కుమారి, గురు ప్రసాద్ గౌడ్, వెంకటయ్య, హర్ష,శ్రీలత, రమేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు జిల్లా కలెక్టర్ సందేశ పత్రాలు అందజేసిన ఎంఈఓ జి.సురేష్



**మల్దకల్ సూర్య న్యూస్:** స్థానిక పీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ నందు గురువారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పదవ తరగతి విద్యార్థుల భవిష్యత్తు జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకునేందుకు, పదోతరగతి లో ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా చేసిన సందేశ పత్రాలను అందరు విద్యార్థులకు మండల విద్యాధికారి జి.సురేష్ చేతులు మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందేశాన్ని విద్యార్థులు తల్లి దండ్రులకు కూడ చదివి వినిపించాలని కోరారు. అదేవిధంగా కలెక్టర్ నిర్వహించిన జూమ్ సమావేశంలో విద్యార్థులు పాల్గొని సబ్జెక్టు నిపుణుల సూచనలు విన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరుగురు దొంగలను అరెస్టు చేసిన పోలీసులు - దొంగల ముఠా గుట్టురట్టు



**వంగూరు సూర్య న్యూస్.** వంగూరు కల్వకుర్తి వెల్దండ పోలీస్ స్టేషన్ ల పరిధిలో పలు దొంగతనాలకు పాల్పడిన ఆరుగురు దొంగలను గురువారం స్థానిక పోలీసులు శ్రీశైలం ఎక్స్ రోడ్ దగ్గర పట్టుకుని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్ పి వెంకటరెడ్డి మాట్లాడుతూ పట్టుబడిన దొంగలు వంగూరు మండలంలోని సర్వారెడ్డిపల్లి అచ్చంపేట మండలంలోని హాజీపూర్ కల్వకుర్తి పట్టణం నాగర్ కర్నూల్ పట్టణం వెల్దండ మండలాలలోని ఇళ్లలో వరుస దొంగతనాలు చేసి బంగారు నగదును దొంగిలించినట్లు తెలిపారు. పట్టుబడిన దొంగలు గతంలో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పలు కేసులలో జైలుకు వెళ్లి వచ్చారని తెలిపారు. పట్టుబడిన దొంగల నుండి ఆరు లక్షల నగదును 6 మొబైల్ ఫోన్లు ఒక ఐరన్ రాడ్డు స్క్రూ డ్రైవర్ ను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. కేసులను ఛేదించి చాకచక్యంతో దొంగలను పట్టుకోవడంలో విశేష కృషి చేసిన పోలీసులను పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సీఐ రఘువీర్ రెడ్డి ఎస్ఐ మహేష్ పాల్గొన్నారు.

## యువకుడు ఆత్మహత్య

**గద్వాల్ సూర్యన్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని శ్రీకృష్ణ గ్రాండ్ హోటల్ లో సర్వర్ గా పని చేస్తున్న ఒడిస్సా రాష్ట్రానికి చెందిన సరోజ్ (21) బుధవారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఒడిస్సాకు చెందిన సరోజ్ గద్వాలలోని భీంనగర్‌లో ఓ ఇంటిలో నివసిస్తూ ఇంట్లో ఎవరు లేని సమయంలో కిటికి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అతని స్నేహితులు కిటికిలోంచి చూడగా విగత జీవిగా కన్పించాడు. సమాచారం అందుకున్న గద్వాల టౌన్ పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని గద్వాల జిల్లా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని త్వరలో పూర్తి వివరాలు వెళ్ళాడిస్తమని పట్టణ ఎస్ఐ కల్యాణ్ కుమార్ తెలిపారు.

## సమస్యలని త్వరితగతిన పరిష్కరిస్తాం-కమీషనర్



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్** -మహబూబ్నగర్ నగర పాలక సంస్థ కమీషనర్ గురువారం డివిజన్ పర్యటన లో భాగంగాడివిజన్ నెంబర్ 47 ఎస్ఎస్ గుట్ట., బికె రెడ్డి కాలనీలను పర్యటించారు. అందులో భాగంగా అక్కడ ఉన్న శానిటేషన్ సమస్యలను వాటర్ సప్లై సమస్యలను మరియు ఇతర సమస్యలను ప్రజల నుండి తెలుసుకొని వారికి త్వరలోనే వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ హలీమా తస్నీమ్ ,ఇంజనీరింగ్ విభాగం, శానిటేషన్ భాగం, టౌన్ ప్లానింగ్ విభాగం పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థి ఎండి అహమ్మద్ మృతి భార్యకు ఆర్థిక సహాయం అందజేత



**చిన్నచింతకుంట, సూర్య న్యూస్** చిన్నచింతకుంట మండల కేంద్రానికి చెందిన పూర్వ విద్యార్థి అయిన యం.డి.అహమ్మద్ మరణించారు మరణవార్త తెలుసుకున్న చిన్నచింతకుంట మండల కేంద్రములోనీ పూర్వవిద్యార్థులు అందరు కలసి పూర్వ విద్యార్థి ఎండి అహమ్మద్‌కి పూలమాలవేసి నివాళులర్పించారు ఆయన భార్య హసీనా బేగంకు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు పూర్వ విద్యార్థుల తరపున రూ, 16000 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు అందజేసిన వారిలో, అనూరాధ పోస్టల్ డిపార్ట్మెంట్, జి.మెర్షమ్మ హెడ్ నర్స్,సునిత టీచర్, గోవిందమ్మ, జి.లలిత, ఎల్.వెంకటేశ్ ఏఎస్ఐ ,యం.డి.హక్ గెజిటెడ్ హెడ్ మాస్టర్, పంతులు వెంకటన్న టీచర్, వై.బాలేశ్వర్ శెట్టి కిరాణా మర్చంట్, రహిమత్ ఎక్సైడ్ బ్యాటరీ డీలర్, ఖాజా మైనోద్దీన్, యం.వెంకటేశ్వర్ రెడ్డి, ప్రకాశ్ శెట్టి, బి.జగదీష్, వి.శ్రీనువాస చారి, ఎస్.సామేలు, టి.బాలన్న, యం.డి.దౌల, జి.ఫిలోగు మాజీ సింగిల్ విండో డైరెక్టర్, ఉన్నారు

## భార్యాభర్తల ఆత్మహత్య యత్నం - భార్య చనిపోగా, భర్త చికిత్స పొందుతున్నాడు



**నవాబుపేట్‌సూర్యన్యూస్:** భార్యాభర్తలు ఆత్మహత్యకు పాల్పడగా భార్య చనిపోయి, భర్త అత్యవసర చికిత్స పొందుతున్న సంఘటన జంగమయ్యపల్లిలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని జంగమయ్యపల్లి గ్రామానికి చెందిన ముర్గని రవి,లావణ్యలకు గత 2సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి 11నెలల పాప ఉంది.కాగా గురువారం ఇంట్లో గొడవ కారణంగా భార్యాభర్తలు ఇద్దరు పొలం దగ్గరకు వెళ్లి పొలంలో ఉన్న చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడుతున్నామని రవి హైదరాబాదులో ఉన్న తన తమ్మునికి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి ఆత్మహత్యకు పాల్పడ్డారు. రవి తమ్ముడు ఇంటి చుట్టుపక్కల వారికి ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా, గ్రామస్తులు పొలం దగ్గరికి వెళ్లి చూడగా అప్పటికే లావణ్య పలకడం లేదని, రవి కొన ఊపిరితో ఉండడంతో గ్రామస్తులు అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వగా భార్యాభర్తలను అంబులెన్స్‌లో జిల్లా ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యులు పరీక్షించి లావణ్య చనిపోయిందని, రవి పరిస్థితి విషమంగా ఉందని చెప్పడం జరిగింది. ప్రస్తుతం రవి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో అత్యవసర విభాగంలో చికిత్స పొందుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

## గత కొన్ని రోజులుగా పిచ్చికుక్క స్వైర విహారం - ఇద్దరిపై దాడి, ఒకరి పరిస్థితి విషమం, పశువులపై కూడా దాడి



**మరికల్ సూర్య న్యూస్:** మరికల్ మండల పరిధిలోని ఇబ్రహీంపట్నం గ్రామంలో పిచ్చికుక్కస్వైర విహారంలో గ్రామస్తులను తీవ్ర భయాందోళనలకు గురిచేసింది. గ్రామానికి సమీపంలో ఉన్న డంపింగ్ యార్డ్ పరిసర ప్రాంతాల నుంచి గ్రామంలోకి చొరబడిన కుక్క ఇద్దరిపై దాడి చేసి తీవ్ర కలకలం రేపింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మరికల్ మండల కేంద్రం నుంచి ఇబ్రహీంపట్నం వెళ్లే మార్గంలో ఉన్న డంపింగ్ యార్డ్ వద్ద ఎప్పటినుంచో అనాథ కుక్కలు సంచరిస్తున్నాయి. గురువారం ఆ ప్రాంతం నుంచి ఓ పిచ్చికుక్క గ్రామంలోకి చొరబడి ఓ వృద్ధ మహిళతో పాటు మరో వ్యక్తిని కాటు వేసింది. అందులో ఒకరు తీవ్రంగా గాయపడడంతో ఆమెని చికిత్స నిమిత్తం మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. బాధితుడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. ఇక అదే కుక్క ఆరు గేదెలు, నాలుగు ఎద్దులు, ఒక గొర్రెపై కూడా దాడి చేసి కాటు వేసిందని గ్రామస్తులు తెలిపారు. దీంతో గ్రామంలో భయాందోళన వాతావరణం నెలకొంది. చివరకు గ్రామస్తులు అప్రమత్తమై పిచ్చికుక్కను పట్టుకుని చంపి తగలబెట్టినట్లు సమాచారం. డంపింగ్ యార్డ్ నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగానే ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికార యంత్రాంగం వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# నేటినుండి ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక

## - గ్రామాలలో 99రోజుల యాక్షన్ ప్లాన్ ప్రారంభం



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండలంలోని గ్రామాలలో ఈనెల 6వ,తేదీ నుంచి జూన్ 9వ, తేదీ వరకు 99రోజులపాటు ప్రతిష్ఠాత్మకంగా'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జయరాం నాయక్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ గ్రామాల రూపురేఖలు మార్చే దిశగా ప్రభుత్వం ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టిందని. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్య మెరుగుదలే లక్ష్యంగా 99రోజుల ప్రత్యేకకార్యాచరణ ప్రకటించిందని, ఇందులో భాగంగా ప్రజా సమస్యలను పరిష్కరించడం, ప్రభుత్వ సేవలను ప్రజలకు సమర్ధంగా అందించడం, పరిసరాల పరిశుభ్రత, ప్రజారోగ్యం, రోడ్డుభవన నిర్మాణాలు, రైతు సంక్షేమం, వ్యవసాయం, విద్య, యువత, క్రీడలు, మహిళల అభ్యున్నతి, పర్యావరణం తదితర అంశాల పైన యాక్షన్ ప్లాన్ ఉంటుందని ఆయన అన్నారు.

# పిఎం శ్రీ జిల్లా పరిషత్ హై స్కూల్లో విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



**దామరగిద్ద సూర్యన్యూస్:** మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ప్రధాని ఉపాధ్యాయుడు సురేష్ మరియు ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో విద్యార్థులు తరగతుల వారిగా వివిధ సబ్జెక్టులు బోధించి ఆకట్టుకున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారిగా, జిహెచ్ఎంగా పుట్టి మణికంఠ, స్పెషల్ ఆఫీసర్గా, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ వంటి బాధ్యతలను తదితర విద్యార్థులు వ్యవహరించారు. వివిధ పోస్టుల్లో బాధ్యతలు వ్యవహరించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం అమృత్ తిప్పన్న, కనకప్ప, శ్రీనివాసరెడ్డి, బాలరాజ్, శంభు లింగం, శ్రీనయ్య విజయకుమార్, అరుణ బి విజయలక్ష్మి మంజుల జి విజయలక్ష్మి రమాదేవి పాల్గొన్నారు.

# మహిళా సంఘ భవనం నిర్మాణానికి భూమిపూజ



**రేవల్లి సూర్యన్యూస్:** కేశంపేట గ్రామంలో మహిళా సంఘాల కోసం కొత్తగా నిర్మించబోయే భవనానికి గురువారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో మహిళా సంఘాల కోసం ప్రత్యేక భవనం లేకపోవడంతో సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడంలో మహిళలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గ్రామ సర్పంచ్ బాదేపల్లి రేవతి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన స్పందించి మహిళా సంఘ భవనాన్ని మంజూరు చేయించారు. భవనం నిర్మాణ ప్రారంభానికి సంబంధించి గురువారం గ్రామ సర్పంచ్ బాదేపల్లి రేవతి, గ్రామ మహిళలు సంప్రదాయంగా పూజలు నిర్వహించి పనులను ప్రారంభించారు. మహిళా సంఘాలకు ప్రత్యేక భవనం మంజూరు చేయించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి కేశంపేట గ్రామస్తులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు అలాగే భవనం ఏర్పడటం వల్ల సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, ఇతర సామాజిక కార్యకలాపాలు సులభంగా నిర్వహించుకునే అవకాశం కలుగుతుందని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాదేపల్లి రేవతి , ఉపసర్పంచ్ బంకల కాశయ్య, పంచాయతీ కార్యదర్శి ఎస్. అరవింద్ కుమార్, ఏపీఎం విష్ణు, వార్డు సభ్యులు, ఆశా వర్కర్లు, బంకల పెద్ద వెంకటయ్యతో పాటు మహిళా సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# అయ్యప్ప సేవ సమితి అరటిపళ్ళు వితరణ



**గోపాలపేట సూర్య:** గోపాలపేట మండల కేంద్రంలో అయ్యప్ప సేవా సమితి అయ్యప్ప స్వామి పుట్టినరోజు పురస్కరించుకొని స్థానిక బస్టాండ్ ప్రాంగణంలో అయ్యప్ప దీక్షాపరులు గురు స్వాములు అయ్యప్ప భక్తులు కలిసి అరటి పళ్ళు పంపిణీ చేశారు అంతేకాక కేదార్నాథ్ గ్రీన్ ట్రీట్ ప్రాథమిక పాఠశాల లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అరటిపండ్లను పంపిణీ చేశారు

# ప్రజలు శాంతియుత వాతావరణంలో పండగలు జరుపుకోవాలి

## - శాంతి సమావేశంలో డిఎస్పి పల్లె శ్రీనివాస్




**అచ్చంపేట సూర్యన్యూస్:** అచ్చంపేట పట్టణంలో ఉన్న ప్రజలందరూ శాంతియుత వాతావరణం లో పండగల జరుపుకోవాలని డి.ఎస్.పి పల్లె శ్రీనివాస్ అన్నారు. గురువారం అచ్చంపేట పట్టణంలోని హిందూ ముస్లిం మత పెద్దలతో ఏర్పాటు చేసిన శాంతి సమావేశం ఏర్పాటు చేశారు డి.ఎస్.పి పల్లె శ్రీనివాస్. ఈ సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ ఒకే నెలలో రంజాన్, ఉగాది, మరియు శ్రీరామ నవమి పండగలు వస్తుండడంతో అచ్చంపేట పోలీస్ స్టేషన్లో హిందూ ముస్లిం మత పెద్దలతో ప్రజా సంఘాల నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రజలు సోషల్ మీడియా పట్ల ప్రభుత్వం గా ఉండాలని కోరారు.ఇతర ప్రాంతాల్లో లేదా దేశాల్లో జరిగే అవాంఛనీయ సంఘటనలను ఇక్కడ చర్చించదుకోవద్దని సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలని వాట్సాప్ గ్రూపులో విద్వేషపూరిత పోస్టులను షేర్ చేయవద్దని హెచ్చరించారు. గ్రూప్ అడ్మిన్లో బాధ్యతగారించి సమాజానికి మంచి చేసే విషయాలను మాత్రమే షేర్ చేయాలని, విద్వేషాలను రెచ్చగొట్టే వారిని తొలగించాలని సూచించారు. హిందూ, ముస్లిం, మత పెద్దలు మాట్లాడుతూ అచ్చంపేటలో తరతరాలుగా అన్నదమ్ముల వలె కలిసి మెలిసి జీవిస్తున్నామని తెలిపారు. గణేష్ నిమర్జనంలో ముస్లిం సోదరులు, రంజాన్ ఇస్తారు విందులో హిందూ సోదరులు, పాల్గొనడం ఇక్కడ ఆనవాయితీగా వస్తుందని, మా మధ్య ఎలాంటి విభేదాలు లేవని పోలీసు అధికారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి పల్లె శ్రీనివాస్ సిఐ నాగరాజు. ఎస్సై సద్దాం హుస్సేన్. కులమత, పెద్దలు ప్రజాసంఘాల, కుల, సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

---

# చదువుకున్న పాఠశాలలోనే ఘన సన్మానం

## - మాజీ విద్యార్థి, నేటి చైర్మన్ సీఎం సురేష్ భావోద్వేగం



**ఐజ సూర్య న్యూస్ :** ఐజ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాయ్స్ హైస్కూల్లో గురువారం విద్యార్థుల కోసం “తక్కువ భయం – ఎక్కువ ఏకాగ్రత – మెరుగైన ఫలితాలు” అనే అంశంపై ప్రత్యేక ప్రేరణాత్మక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐజ మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమ ప్రారంభంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, ఎంఈఓ ఉపాధ్యాయ బృందం కలిసి చైర్మన్ ని శాలువాతో ఘనంగా సన్మానించారు. తమ పాఠశాలలో చదివిన విద్యార్థి నేడు పట్టణ ప్రథమ పౌరుడిగా రావడం తమకు ఎంతో గర్వకారణమని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. సన్మాన గ్రహీతగా చైర్మన్ సీఎం సురేష్ మాట్లాడుతూ తాను కూడా ఇదే పాఠశాలలో ఒక సామాన్య విద్యార్థిగా చదువుకున్నానని, నేడు అదే పాఠశాలకు ముఖ్య అతిథిగా రావడం తన జన్మ సుకృతమని భావోద్వేగానికి లోనయ్యారు. విద్యార్థులు పరీక్షల సమయంలో అనవసర భయాలకు లోనుకాకుండా, సరైన ప్రణాళికతో చదివితే అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని సూచించారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థుల జీవితాలను మార్చగలిగే గొప్ప ఆయుధం విద్య మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నత పదవులను అధిరోహించి సమాజానికి సేవ చేయాలని, అలాగే ఉత్తమ వ్యాపారవేత్తలుగా, నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం తరపున మరియు వ్యక్తిగతంగా ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం, పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను చైర్మన్ చేతుల మీదుగా సన్మానించి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ శ్రీనివాస్ అడిగారు పాల్గొని విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని నింపేలా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిహెచ్ఎస్ బాయ్స్ మరియు గర్ల్స్ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భయాన్ని వీడి, ఏకాగ్రత క్రమశిక్షణతో కష్టపడితే ప్రతి విద్యార్థి తన భవిష్యత్తును బంగారుమయం చేసుకోవచ్చని ఈ కార్యక్రమం ద్వారా సందేశం ఇచ్చారు.

---

# గ్రామాల్లో శాంతి భద్రత పరిరక్షణలో సర్పంచుల పాత్ర కీలకం - ఎస్సై ఎస్ఎం నవీద్



**కృష్ణ సూర్య న్యూస్ :** మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో శాంతి భద్రత పరిరక్షణలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని ఎస్సై ఎస్ఎం నవీద్ అన్నారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు గురువారం మండలంలోని పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఎస్సై ఆధ్వర్యంలో అన్ని గ్రామాల సర్పంచ్ లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి భద్రత పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఎస్సై మాట్లాడుతూ గ్రామాల్లో శాంతి భద్రత పరిరక్షణలో సర్పంచులు, గ్రామ పెద్దలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని కోరారు. అదేవిధంగా గ్రామాల్లో జరిగే చిన్న చిన్న వివాదాలను ముందుగానే పరిష్కరించి లేదా పోలీసులకు సమాచారం అందించి శాంతి భద్రతలకు భంగం కలగకుండా చూడాలని పలు సూచనలు సలహాలు సూచించారు. ఇటీవల దేవాలయాల్లో జరుగుతున్న దొంగతనాల నేపథ్యంలో గ్రామాల్లోని దేవాలయాల వద్ద ప్రత్యేకంగా అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు తిరుగుతున్నట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. రాత్రి సమయంలో గ్రామాల్లో గస్తీ ఏర్పాటుకు గ్రామ పెద్దలు ముందుకు రావాలన్నారు. ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరిస్తూ గ్రామాల్లో శాంతి భద్రతలను ఎప్పటికప్పుడు కాపాడాలన్నారు. గ్రామాల భద్రత కొరకు సీసీ కెమెరాలు స్వచ్ఛందంగా ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై నవీద్ కోరారు. ఈ సమావేశంలో ఆయా గ్రామాల సర్పంచులు, గ్రామ పెద్దలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల్లో భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి : ఎస్సై అశోక్ బాబు



**మాగనూర్ సూర్య న్యూస్ :** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు మాగనూరు పోలీస్ స్టేషన్లో మండల పరిధిలోని సర్పంచులు, ఉప సర్పంచులు గ్రామ పెద్దలు, యువతతో మాగనూరు ఎస్సై అశోక్ బాబు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామాల్లో భద్రతను మరింత బలోపేతం చేసేందుకు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, సీసీ కెమెరాల వల్ల నేరాలను ముందుగానే గుర్తించడం, నేరస్థులను త్వరగా పట్టుకోవడం సులభమవుతుందన్నారు. గ్రామాల్లో శాంతి భద్రత పరిరక్షణలో సర్పంచులు, గ్రామ పెద్దల పాత్ర కీలకమని, గ్రామానికి కొత్తగా వచ్చే వ్యక్తులు లేదా అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తుల వివరాలను వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ఇటీవల దేవాలయాల్లో జరుగుతున్న దొంగతనాల నేపథ్యంలో గ్రామాల్లోని దేవాలయాల వద్ద ప్రత్యేకంగా అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తుల సమాచారం వెంటనే పోలీసులకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, గ్రామ పెద్దలు, యువత మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మను సన్మానించిన రిటైర్డ్ టీచర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** నారాయణపేట మున్సిపాలిటీలో మూడో వార్డు నుంచి ఎన్నికైన కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ భీమయ్యను గురువారం మక్తల్ కు చెందిన రిటైర్డ్ టీచర్ పాడువల్లి జనార్దన్ ముదిరాజ్ నారాయణపేటకు వచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జనార్ధన్ ముదిరాజ్ మాట్లాడుతూ ఇదివరకు ఉన్న అనుభవాన్ని క్రోడీకరించి వార్డు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఇంత దూరం వయసు పై బడిన వచ్చి తనను సన్మానించినందుకు కాకర్ల నారాయణమ్మ కృతజ్ఞతలు తెలిపారు. పెద్దల ఆశీస్సులు ఉండాలని ప్రజల శ్రేయస్సు కోసం కృషి చేస్తానని అన్నారు.

## కాలనీల సుందరీకరణే లక్ష్యం : ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**అచ్చంపేట, సూర్య టౌన్,న్యూస్:** ప్రతి కాలనీలో సమస్యలు లేకుండా అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు.మార్నింగ్ వాక్ లో భాగంగా గురువారం పట్టణంలో రెండవ వార్డు సాయినగర్ కాలనీలో ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు వి పర్యటించారు.కాలనీలో మార్నింగ వాక్ చేస్తూ కాలనీలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కాలని సమస్యలపై సంబంధిత అధికారులు దృష్టి సారించాలని సూచించారు.అదేవిధంగా ఎటువంటి సమస్యలు ఉన్నా నేరుగా నా దృష్టికి తేవాలని పేర్కొన్నారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్,మాజీ ఎంపీపీ రామనాథం, కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజు, గోపాల్ రెడ్డి, కాలని వాసులు సుంకరి లింగం,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల ఎదుగుదలకు పోషకాహారం తప్పనిసరి - కౌన్సిలర్ మహమ్మద్ షాహిద్




**కల్వకుర్తి సూర్య న్యూస్ :** పిల్లల ఎదుగుదలకు పోషకాహారం తప్పనిసరిగా ఇవ్వాలని 19 వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ షాహిద్ తెలిపారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని సుభాష్నగర్ కాలనీ అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన అన్నప్రాసన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ అంగన్వాడికేంద్రంలో చిన్నారులకుఆటపాటలతో విద్యను అందిస్తున్నారని, చిన్నారులను అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని ఆయన కోరారు, అనంతరం అంగన్వాడి టీచర్ అలివేలు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సాధిక్, అంగన్వాడి సిబ్బంది, చిన్నారులు, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు చెస్ బోర్డు ప్రధానం చేసిన : పాలమూరు ఎన్ఆర్ఐ ఫోరం, సుభిక్ష ఫౌండేషన్



**దామరగిద్ద సూర్య న్యూస్ :** మండలపరిధిలోని అయ్యవారిపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ అనంతమ్మ మరియు యువకుల ఆధ్వర్యంలో ప్రైమరి పాఠశాల విద్యార్థులకు, పాలమూరు ఎన్ఆర్ఐ ఫోరమ్, మరియు సుబిక్ష ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు చెస్ బోర్డు ప్రదానం చేశారు.ఈ సందర్భంగ గ్రామ యువకుడు అరుణ్ కుమార్ మాట్లాడుతూ మన గ్రామ పాఠశాల విద్యార్థులు మేధస్సు పరంగ, శారీరకంగా ఆరోగ్యవంతంగ ఉండాలని సమాజంలో క్రమ శిక్షణతో ఉండిఉన్నతవిద్యావంతులు కావాలని అలాగే మీ తల్లిదండ్రులకు, మన గ్రామానికి మంచిపేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఉపాధ్యాయురాలు జిమాలతియాదవ్ ఉపసర్పంచ్ శ్రీకాంత్, గ్రామ యువకులు బాలరాజ్, శ్రీనివాస్, బాలవర్ధన్ రెడ్డి, బాల్రెడ్డి, వెంకటప్ప లవకుమార్ పాల్గొన్నారు.

## శ్రీశైలం-హైదరాబాద్ ప్రధాన రహదారిపై పులి హల్చల్



**అచ్చంపేట సూర్యన్యూస్:** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం నల్లమల్ల అటవీ ప్రాంతంలో బుధవారం రాత్రి హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన రహదార్పై పులిహల్చల్ చేసింది. రాత్రి అటవీశాఖ అధికారులు డ్రోన్ సర్వేకి వెళ్తుండగా అటవీ ప్రాంతంలోని గుండం సమీపంలో ప్రధాన రహదారిపై నడుచుకుంటూ వెళుతుండగా వెనకనే వెళుతున్న అటవీశాఖ అధికారులు తమచరవాణిలో పులి నడుచుకుంటూ వెళుతున్న దృశ్యాలను బంధించారు.

# ఉపాధ్యాయుల ఆత్మగౌరవం దెబ్బతీసేలా విద్యా కమిషన్ నివేదిక

### - విద్యా కమిషన్ సూచనలను సవరించాలి
### - జిల్లా మహిళా అధ్యక్షురాలు పుష్పవతి



**నాగర్కర్నూల్, ఎడ్యుకేషన్, సూర్యన్యూస్:** తెలంగాణ విద్యా కమిషన్ చేసిన కొన్ని సూచనలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ్రాశాఖ తెలంగాణ నాగర్కర్నూల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు పుష్పవతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. సాయిరెడ్డి తెలిపారు. గౌరవ అధ్యక్షుడు అమర్ సింహా రెడ్డి, జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, సోషల్ మీడియా కన్వీనర్ శివరామకృష్ణ గౌడ్ సంయుక్తంగా గురువారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. భవిష్యత్ పౌరులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారని, సమాజ నిర్మాణంలో వారి సేవలు అమూల్యమని వారు పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు ఇచ్చే వేతనం అనేది దేశ భవిష్యత్తుకు పెట్టుబడిగా భావించాలని అన్నారు. మానవ వనరులను తయారు చేసే ముఖ్యమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని తెలిపారు. తెలంగాణ విద్యా విధానం--2026 పేరుతో విద్యా కమిషన్ సమర్పించిన నివేదిక రాష్ట్ర విద్యా ప్రగతికి కొత్త దిశానిర్దేశం చేయాల్సి ఉన్నప్పటికీ, అందులో ఉపాధ్యాయుల వేతనాలు, ప్రమోషన్లు, నియామకాలపై చేసిన కొన్ని వ్యాఖ్యలు ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా గణాంకాల ఆధారంగా మదింపు చేయడం వల్ల విద్యారంగంలో అనారోగ్యకరమైన పోటీ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందన్నారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఒక ప్రధానోపాధ్యాయుడు మరియు కనీసం నలుగురు ఉపాధ్యాయులు ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రవాణా సౌకర్యం, డిజిటల్ విద్య, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత విద్య, పాఠశాలలలో మౌలిక వసతులు, వృత్తి విద్య, క్రీడా విద్య వంటి అంశాలను బలోపేతం చేసి విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదపడే విధంగా విద్యా విధానం ఉండాలని కోరారు. రాబోయే నియామకాలలో కాంట్రాక్ట్ విధానం తీసుకురావడం, అప్రెంటిషిప్ విధానం కొనసాగించడం, రెగ్యులర్ నియామకాలను తగ్గించడం వంటి అంశాలు నిరుద్యోగ యువతను మరియు ఉపాధ్యాయులను అవమానించేలా ఉన్నాయని విమర్శించారు. కాబట్టి విద్యా కమిషన్ నివేదికలోని ఈ అంశాలను వెంటనే సవరించి, విద్యారంగ నిపుణుల సూచనలు తీసుకొని తగిన మార్పులు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

# మూఢనమ్మకాల నిర్మూలన సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా నీలకంఠం ఎన్నిక



**కోడేరు, సూర్యన్యూస్:** నాగర్కర్నూల్ జిల్లా కోడేర్ మండలం ఎత్తం గ్రామానికి చెందిన చెక్కర్ల నీలకంఠం తెలంగాణ రాష్ట్రానికి మూఢనమ్మకాల నిర్మూలన సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన రాష్ట్ర కమిటీ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి ఐదుగురు పోటీపడగా అత్యధిక మెజారిటీతో నీలకంఠం గెలుపొందారు. గతరెండున్నర సంవత్సరాలుగా మూఢనమ్మకాల నిర్మూలన కోసం నీలకంఠం విశేషంగా కృషి చేస్తున్నారు. రాష్ట్రంలో అనేక జిల్లాలలో పర్యటించారు. సౌత్ ఇండియాలో తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, కర్ణాటక, బెంగళూరు, ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం, విజయవాడ మరియు రాయలసీమల్లోను నీలకంఠం విశేషంగా పనిచేసారు. మొదట నాగర్కర్నూల్ జిల్లా ఇంచార్జిగా ఉండి నాగర్ జిల్లా మహాసభలను నిర్వహించారు. జిల్లాలో అనేక గ్రామాలు పర్యటించారు. ప్రకృతి దర్శనం కార్యక్రమాలు నిర్వహించారు. కులాంతర మతాంతర దండల పెళ్లిలను సమన్వయం చేశారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ఎక్కడ మూఢనమ్మకాల సంఘటనలు జరిగినా వేగంగా స్పందిస్తూ ఆయా ప్రాంతాలకు వెళ్ళి ప్రజలను చైతన్య పరుస్తున్నారు. కూకట్ పల్లిలో మ్యాజిక్ శిక్షణ పూర్తి చేసుకున్న నీలకంఠం సంఘం ఆద్వర్యంలో జరిగిన కర్నూల్, కూకట్ పల్లి, ఉండవల్లి, మోకిల్లా, చేవెళ్ల లలో జరిగిన శిక్షణా తరగతుల్లో క్రియాశీలకు పాత్ర పోషిస్తూ నాయకత్వం వహించారు. గత సెప్టెంబర్ లో ముంబైలో జరిగిన జాతీయ మహాసభలలో కేంద్ర కమిటీ సభ్యులుగా నియమితులు అయ్యారు. సంఘం నిర్మాణంలో, విస్తరణలో కార్యక్రమాల నిర్వహణలో క్రియాశీలకంగా పని చేసి రాష్ట్ర అధ్యక్షుడు గా ఎన్నికయ్యారు. రెండు సంవత్సరాల పాటు తాను ఈ భాద్యతలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా వ్యవస్థాపకులు డా. బైరి నరేష్ సుజాత టీచర్లు తనకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రఅధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా నీలకంఠం మాట్లాడుతూ మన ప్రధాన లక్ష్యం మూఢనమ్మకాలను నిర్మూలించడం ప్రజలను చైతన్యపరచడం దానికోసం మరింత అంకితభావంతో అందరినీ కలుపుకొని ముందుకు వెళ్తాను అన్నారు. తనపై నమ్మకంతో ఓటు వేసిన క్రియాశీలక నాయకులకు, అండగా ఉండి ప్రోత్సహిస్తున్న సంఘం వ్యవస్థాపకులకు నీలకంఠం కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో పలు ప్రజాసంఘాల వారు నీలకంఠం కు శుభాకాంక్షలు తెలిపారు.

# కొత్త ఫీచర్తో వచ్చిన మహేంద్ర585ఞ1 మహేంద్ర ట్రాక్టర్ను అమ్రాబాద్లో ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హరి నారాయణ గౌడ్

**పదర. సూర్యన్యూస్.** మండలకేంద్రంలో నీ కొత్త బస్టాండ్ దగ్గర మహేంద్ర ట్రాక్టర్ యాజమాన్యం కొత్త ఫీచర్స్ తో వచ్చిన మహేంద్ర ట్రాక్టర్585ఞ1 సేల్స్ కోసం ఏర్పాటుచేసిన ఆవిష్కరణ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ అమ్రాబాద్ మండల అధ్యక్షులు నారాయణగౌడ్. అమ్రాబాద్ ఉపసర్పంచ్ రాజారాం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఉప సర్పంచ్ రాజారాం గౌడ్ తో కలిసి జ్యోతిని వెలిగించి ట్రాక్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరి నారాయణ గౌడ్ మాట్లాడుతూ ఆరు సంవత్సరాల వారెంటుతో కొత్త ఫీచర్ తో వచ్చిన మహేంద్ర ట్రాక్టర్ అన్ని రకాల వ్యవసాయ పనులకు ఎంతో ఉపయోగపడుతుందని ఈ అవకాశాన్ని రైతులు ఉపయోగించుకోవాలని హరి నారాయణ గౌడ్ కోరారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తిరుమలయ్య.



బీకాం బాల సాయిలు. కృష్ణయ్య. రేనయ్య. నిరంజన్. శ్రీనివాసులు. మేనేజర్ రమేష్. సేల్స్ మాన్ సైదులు. మెకానిక్ మల్లేష్. తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నియామక పత్రాలు అందజేత

**మహబూబ్ నగర్ పియూ సూర్య న్యూస్:** ఆర్.టెక్ సొల్యూషన్స్ హైదరాబాద్ వారు తేది 18 ఫిబ్రవరి 2026 న నిర్వహించిన ఇంటర్వ్యూలో పాలమూరు విశ్వవిద్యాలయం ఎంబీఏ 6 విద్యార్థులు మరియు యంకం 3 విద్యార్థులకు ఎంపికైనటువంటి ధ్రువపత్రాలను ఈ గురువారం పాలమూరు విశ్వవిద్యాల యం ఉపకులపతి ప్రొఫెసర్ జి.ఎన్. శ్రీనివాస్ అందజేశారు. ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంపికైనటువంటి విద్యార్థిని విద్యార్థులకు మూడు నెలల ప్రొబేషన్ కాలములో 1,80,000 మరియు శిక్షణ కాలం పూర్తయిన తర్వాత ఒక సంవత్సరమునకు 6,00,000 అందజేస్తారని తెలిపారు. ఎంపికైనటువంటి విద్యార్థిని విద్యార్థులు కంపెనీలలో సమయపాలన పాటించి క్రమశిక్షణతో పనిచేసి పాలమూరు విశ్వవిద్యాలయం పేరు ప్రతిష్టలను నిలబెట్టేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.రమేష్ బాబు, మరియు ప్రిన్సిపల్ యూనివర్సిటీ పీజీ కాలేజ్ డాక్టర్ డి మధుసూదన్ రెడ్డి,వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మన్నెమోని కృష్ణయ్య, కామర్స్ బి ఓ ఎస్ చైర్మన్ డాక్టర్ కె రాజ్ కుమార్ , బిజినెస్ మేనేజ్మెంట్ విభాగ అధిపతి డాక్టర్ జావేద్ మహమ్మద్ ఖాన్, ప్లేస్మెంట్ ఆఫీసర్ పాలమూరు విశ్వవిద్యాలయం డాక్టర్ ఎస్ ఎన్ అర్జున్ కుమార్తో పాటు ఇంటర్వ్యూ లో సెలెక్ట్ అయిన విద్యార్థిని విద్యార్థులు యంకం నుండి కావేరి, మణికుమార్, సనా ఖాతూన్, మరియు ఎంబీఏ నుండి పి అమృత, ఆర్.మేఘన, శ్రావణి, ఏ రమ్య, బి.శరత్ కుమార్, నానీ ప్రసాద్ పాల్గొన్నారు.



## విద్యుత్ ఆధునికరణ పనులు ప్రారంభం

### - సర్పంచ్ కొమ్ముచంద్రశేఖర్



నూతన వైరింగ్ పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్



పాడైపోయిన చేతి పంపును పరిశీలిస్తున్న సర్పంచ్ వార్డు సభ్యులు

**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లి మండల కేంద్రంలో శాశ్వత స్ట్రీట్ లైట్ వైరింగ్ విద్యుత్ ఆధునీకరణ పనులను మేజర్ పంచాయతీ సర్పంచ్ చంద్రశేఖర్, ఉప సర్పంచ్ వారణాసి శ్రీనివాసులు వార్డు సభ్యుల ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండల కేంద్రంలోని లింగాల్ రోడ్డు నుంచి దాస్ పల్లి రోడ్డులో గల సిఎల్ఆర్ విద్యాసంస్థల వరకు శాశ్వత సర్వీస్ వైరు ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. భవిష్యత్తులో విద్యుత్ సమస్య లేకుండా ఉంటుందని అన్నారు. అదేవిధంగా గ్రామంలో వేసవి సమీపిస్తున్నాడంతో త్రాగునీటి వనరులకు ఇబ్బంది కాకుండా గ్రామంలోని చేతి పంపులు, బోరు మోటర్లకు మరమ్మతులు చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ శాశ్వత వైరింగ్ ఏర్పాటు చేస్తుండడంపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. సర్పంచ్ ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, వార్డ్ సభ్యులు విద్యుత్ లైన్మెన్ లింగంసిబ్బంది నాయకులు పాల్గొనారు.

## మాధ్వర్ గ్రామ అభివృద్దే నా ధ్యేయం

### - మద్వార్ గ్రామ సర్పంచ్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి



**మక్తల్ సూర్యన్యూస్:** మధ్వార్ గ్రామ అభివృద్దే తన ధ్యేయం అని సర్పంచ్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మండల పరిధిలోని మద్వార్ గ్రామా సమస్యలను పరిశీలిస్తూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కారానికి దృష్టి సారించారు. సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీలో ఉన్న మురుగు మట్టిని తీపించారు.రోడ్డుకు ఇరువైపులా ముండ్ల చెట్లను తొలగించి ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించారు. వేసవి రాకముందే మంచినీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టడం ప్రజలకు ఉపాధి హామీ పనులు కల్పించడంలాంటి పనులకు శ్రీకారం చుట్టారు. గురువారం నారాయణపేట మెయిన్ రోడ్డు.మద్వార్ స్టేజ్ నుంచి గ్రామంలోకి వెళ్లే బీటు రోడ్డు ఇరువైపులా మొలచిన పిచ్చి మొక్కలను జెసిబి తో తొలగించారు. దీంతో గ్రామ వాసులు రోడ్డుకు ఇరువైపుల చెట్లను తొలగించడం వల్ల రవాణా సౌకర్యం గాని విద్యార్థుల కోసం వచ్చే బస్సులు గాని ఇబ్బంది లేకుండా వుంది అన్నారు ఈ కార్యక్రమలో గ్రామ ఉప సర్పంచ్ కె శివాని, శ్రీనివాస్, వార్డ్ మెంబర్ నరసింహ, ఎర్ర తాయప్ప, పూజ బాలప్ప, వడ్ల రాములు, గుడిసె రాజు, దుబాయ్ హనుమంతు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## విద్యార్థులకు భరోసా కేంద్రం పై అవగాహన



**చిన్నచింతకుంట, సూర్యన్యూస్** మండలంలోనీ లాల్ కోట గ్రామ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రధాన ఉపాధ్యాయులు మండల విద్యాధికారి పి, మురళీకృష్ణ అధ్యక్షతన పాఠశాల విద్యార్థులకు జిల్లా పోలీసు వారిచే భరోసా కేంద్రం అనే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి బాల బాలికలకు ఫోక్సో చట్టం అవగాహన గురించి గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్‌ల గురించి వివరిస్తూ విద్యార్థులు తీసుకోవాల్సి జాగ్రత్తలు గురించి తెలియజేశారు ఈ కార్యక్రమంలో పోలీసులు భరోసా కేంద్రం నుంచి వచ్చిన మౌనిక అండ్ టీం ని పాఠశాల తరపున రాబోయే మహిళా దినోత్సవశీ సందర్భంగా ముందస్తుగా పాఠశాలలో ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు మండల విద్యాధికారి మురళీకృష్ణ మరియు పాఠశాల సిబ్బంది ఈ మహిళ పోలీస్ టీంని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది గంగయ్య జయలక్ష్మి సావిత్రి ఈశ్వరయ్య సుమన్ తదితరులు పాల్గొనడం జరిగింది

## బీసీలను మరోసారి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

### - ముష్టిపల్లి సర్పంచ్ చింతకింది కృష్ణమ్మ విష్ణు



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** బీసీలకు రాజకీయంగా ఆర్థికంగా ఎదిగే అవకాశాలు కల్పిస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి బీసీలను మోసం చేసిందని ముష్టిపల్లి గ్రామ సర్పంచ్ చింతకింది కృష్ణమ్మ విష్ణు తీవ్రంగా విమర్శించారు. బీసీలకు న్యాయం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆ హామీలను నిలబెట్టుకోవడంలో పూర్తిగా విఫలమైందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో బీసీల సంక్షేమం కోసం అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం ప్రదర్శించిందన్నారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పినా, ఆ హామీ అమలు కాలేదని పేర్కొన్నారు. అప్పట్లో కోర్టు అనుమతి లేదని చెప్పి బాధ్యత తప్పించుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కూడా బీసీలకు ప్రాధాన్యం ఇవ్వడంలో విఫలమైందని విమర్శించారు.ఇటీవల జరిగిన రాజ్యసభ సభ్యుల ఎంపికలో బీసీలకు ప్రాతినిధ్యం కల్పించే మంచి అవకాశం ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ బీసీ వర్గాలను పూర్తిగా పక్కన పెట్టిందని ఆయన అన్నారు. బీసీలకు అవకాశం ఇవ్వకుండా తమకు అనుకూలంగా ఉండే వ్యక్తులకు, అలాగే పార్టీ పెద్దలకు దగ్గరగా ఉన్న వారికి అవకాశాలు కల్పించడం కాంగ్రెస్ పార్టీ అసలు స్వభావాన్ని మరోసారి బయటపెట్టిందని విమర్శించారు. తమ అవినీతి వ్యవహారాల్లో భాగస్వామిగా ఉన్న వేం నరేందర్ రెడ్డి వంటి వారికి అవకాశాలు కల్పించడం, అలాగే పార్టీ పెద్దలకు అనుకూలంగా పనిచేసే వ్యక్తులకు రాజ్యసభ సభ్యత్వం ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ పార్టీ బీసీలను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆయన ఆరోపించారు. బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు అదే బీసీలను పక్కన పెట్టడం దురదృష్టకరమని అన్నారు.బీసీ వర్గాలు రాష్ట్ర అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం వారికి సరైన ప్రాతినిధ్యం కల్పించడంలో విఫలమైందని ఆయన పేర్కొన్నారు. బీసీల హక్కులను కాపాడేందుకు తమ పోరాటం కొనసాగుతుందని, భవిష్యత్తులో బీసీ సమాజం కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతుందని ముష్టిపల్లి సర్పంచ్ చింతకింది కృష్ణమ్మ విష్ణు హెచ్చరించారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో కొబ్బరికాయల వేలం

### - కొబ్బరికాయల వేలం రూ;15లక్షల73వేలు



**చారకొండ,సూర్యన్యూస్:** చారకొండ మండలం సిరసనగండ్ల గుట్ట అయోధ్యనగర్‌గుట్టలో వెలసిన తెలంగాణ రాష్ట్రంలో రెండవ అపర భద్రాదిగా ప్రఖ్యాతిగాంచిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల సందర్భంగా జాతర వేలం ప్రకటన ఆలయం చైర్మన్ దేరం రామశర్మ,ఈవో ఆంజనేయులు, దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ వీణధరి ఆధ్వర్యంలో కొబ్బరికాయలు, కొబ్బరి చిప్పలు, తలనీలాల వేలం ప్రకటన గురువారం దేవస్థానం కళ్యాణ మండపం వద్ద నిర్వహించారు. కొబ్బరికాయల వేలం లో మహబూబ్నగర్ కు చెందిన అరుణ్ కుమార్ 15 లక్షల 73 వేల రూపాయల వేలం దక్కించుకున్నారు. కొబ్బరి చిప్పల వేలంలో అల్లిపూర్ కు చెందిన టి అంజన్న 1లక్ష 90 వేల రూపాయలతో వేలం దక్కించుకున్నారు. అదేవిధంగా తలనీలాలు వేలం ప్రకటనలో దాసరి రామకృష్ణ 1లక్ష23 వేల రూపాయల వేలం దక్కించుకున్నారు. వేలం నిర్వహించి వారు మార్చి 23-2026 నుండి ఏప్రిల్ 06-2026 వరకు నిర్వహించుటకు దేవాదాయ శాఖ నిర్ణయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిరిసనగండ్ల సర్పంచ్ కామెళ్ళ రామస్వామి,ఉప సర్పంచ్ కళ్ళు సురేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, దేవాలయ మేనేజర్ నిరంజన్, నాయకులు డిసిసి ప్రధాన కార్యదర్శి డాక్టర్ గ్యార మహేందర్, సిపిఐ జిల్లా నాయకులు డాక్టర్ చిలువేరు శ్రీనివాసులు,ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు గోరేటి శివ, షావుకా శంకరయ్య, నారాయణ్ సందీప్ రెడ్డి, రామకృష్ణ ,పసుల వెంకటయ్య వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య సెంట్రల్ స్కూల్ యాజమాన్యం పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

### - రూరల్ ఎస్ఐకు పిర్యాదు



**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్ :** మహబూబ్‌నగర్ జిల్లాలోని చైతన్య సెంట్రల్ స్కూల్‌లో చదువుతున్న విద్యార్థినిపై జరిగిన ఘటనకు సంబంధించి స్కూల్ యాజమాన్యం తీవ్రమైన నిర్లక్ష్యం మరియు బాధ్యతారాహిత్యంతో వ్యవహరించినట్లు వార్తలు వెలువడ్డాయి. చిన్నారి భద్రతను కాపాడాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ యాజమాన్యం సరైన భద్రతా చర్యలు తీసుకోకపోవడం వల్ల ఈ ఘటన జరిగిందని విద్యార్థి సంఘాలు ఆవేదన వ్యక్తపరిచారు. చిన్నారుల భద్రతను నిర్ధారించడంలో విఫలమైన స్కూల్ యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం అత్యవసరం అన్నారు. స్కూల్ లో దాడి జరిగిన తర్వాత ఎస్ ఐ ఇన్ఫర్మేషన్ తెలుసుకుని / తెలిపితే నేరుగా వచ్చి.. టీచర్ పై మాత్రమే..విచారణ చేస్కుని కేసు చేసిన నమోదు చేయడం సరికాదు అన్నారు. ప్రజా విధి నిర్వర్తించడంలో విఫలం మేనేజ్ మెంట్ విఫలం,ప్రభుత్వ ఆదేశాల ఉల్లంఘన,నేరానికి సంబంధించిన ఆధారాలను దాచడం,కుట్ర,సామూహిక ఉద్దేశంతో నేరం చిన్నారిపై జరిగిన నేరాన్ని పోలీస్ సిబ్బందికి తెలియజేయకపోవడం / నిర్లక్ష్యం,ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి చైతన్య సెంట్రల్ స్కూల్ యాజమాన్యం పై క్రిమినల్ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ ఐ కు విద్యార్థి సంఘ నాయకులు డిమాండ్ చేశారు.చిన్నారుల భద్రతను కాపాడటం కోసం ఇది అత్యంత అవసరం. చైల్డ్ ప్రొటాక్షన్ కమిషన్ కు లోకాయుక్త లో కూడా పిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమం లో డి వై ఎఫ్ ఐ జిల్లా సెక్రెటరీ ప్రశాంత్, గ్రాడ్యుయేషన్ అసోసియేషన్ సెక్రెటరీ భరత్ , ఎస్ ఎఫ్ ఐ జిల్లా నాయకులు నందు, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు లోకేష్, నాయకులు గోపాల్, శివ ,అంజి, భాను ప్రసాద్ పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




**మల్దకల్ సూర్య న్యూస్:** విద్యార్థులు కష్టపడి రాకుండా ఇష్టపడి చదివినప్పుడే అనుకున్న లక్ష్యం సాధిస్తారని పాఠశాల హెచ్ఎం మహేష్ అన్నారు. జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని బిజ్వారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గురువారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విదార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. విద్యార్థులు ఒక రోజు జిల్లా కలెక్టర్‌గా అరుణ, ఆర్డీఓ మోహన్, డిఈఒ శ్రావణి, ఎంఈఓ అభిషేక్ ,ప్రధానోపాధ్యాయులు గా శివ, పాఠశాలకు రావడం పలువురిని ఆకట్టుకుంది. విద్యార్థులే ఉపాధ్యాయులుగా చక్కటి పాఠశాలను బోధించారు. విద్యార్థుల వేషధారణ ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందించారు. ప్రధానోపాధ్యాయులు జి.మహేష్ మాట్లాడుతూ జీవితంలో ప్రతి ఒక్కరూ పాఠశాల గడిచిన కాలం ఎంతో అమూల్యమైనదని విద్యార్థులందరూ 10వ తరగతి వార్షిక పరీక్షలో మంచి ఉత్తీర్ణత శాతం సాధించవలసిందిగా విద్యార్థులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వై. శైలజ శ్రీనివాసరెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు అనురాధ, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యం ఇసుక డంపులే సాక్ష్యం

- ప్రజలకు అందని ద్రాక్షలా ట్రాక్టర్ ఇసుక
- ట్రాక్టర్ ఇసుక ధర
- సామాన్యులకు1000 రూపాయలు ప్రభుత్వం నిర్ణయించాలి
- తెలంగాణ రాజ్యాధికార పార్టీ యూత్ జిల్లా అధ్యక్షులు జి.రవికుమార్



**మదనాపురం సూర్యన్యూస్:** గ్రామాల్లో నిత్యం ఇసుకను అక్రమంగా తరలిస్తున్నా. సంబంధిత శాఖ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తు న్నారని తెలంగాణ రాజ్యాధికార పార్టీ యూత్ జిల్లా అధ్యక్షులు జి.రవికుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. వనపర్తి జిల్లా మదనాపురం మండలం కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వివిధ గ్రామాలలో నిత్యం పగలు, రాత్రి తేడా లేకుండా ఇసుక అక్రమ రవాణా సాగుతుందని పేర్కొంటున్నారు. ఇసుక రవాణాను నియంత్రించి, వాల్టా చట్టాన్నికాపాడాల్సిన అధికారులే ఇసుక అక్రమార్కులకు వత్తాసు పలుకుతున్నట్లు ఆరోపణలు మండలంలో బాహటంగా వినిపిస్తున్నాయని కోరారు. సామాన్య ప్రజలకు ఇసుక అందరిని ద్రాక్షగా మారిందని, సామాన్య ప్రజలు ఇల్లు కట్టుకోవడానికి నానా అవస్థలు పడుతున్నారని ఒక ట్రాక్టర్ ఇసుక 1000 రూపాయలకే అందజేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇసుక ఇప్పుడు బంగారమైపోతోందని, అక్రమంగా 5వేలు నుంచి 6వేల వరకు బ్లాక్ మార్కెట్ గా కృత్రిమంగా సృష్టించి, సామాన్యులకు భారంగా అక్రమార్కుల పాలిటవరంగా మారిందని ఆరోపించారు. సామాన్యులకు ఇసుకను సులభంగా, తక్కువ ధరకే అందుబాటులో ఉండాలని తెలిపారు.ఇసుక ధరలు అమాంతం పెరగడం సామాన్యులకు, మధ్యతరగతి ప్రజల సొంతింటి కలలకు పెద్ద భారంగా మారిందని కోరారు. ఇప్పటికైనా మండలంలో ఇసుక అక్రమ రవాణాను నియంత్రించేందుకు జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## క్రీడాకారులను సన్మానించిన విశ్రాంత పిఈటి బి.గోపాలం



**మక్తల్ సూర్య న్యూస్** ఈనెల 1న బండ్లగూడ నాగోల్ వాటర్ బోర్డ్ సెంట్రల్ గ్రౌండ్లో జరిగిన, అస్మితఖేలో ఇండియా రాష్ట్రస్థాయి మహిళల సైక్లింగ్ పోటీలలో రాష్ట్ర వ్యాప్తంగా 272 మంది సైకిల్ రైడర్స్ పాల్గొనగా, నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ఆధ్వర్యంలో జిల్లా నుండి 60 మంది బాలికలు పాల్గొనగా, అందులో ఎం జె పి గురుకుల బాలికల పాఠశాల నర్వ సైకిలింగ్ రైడర్స్ 13 మంది పాల్గొని, మంచి ప్రతిభ చాటి 18 సంవత్సరాల లోపు పది కిలోమీటర్ల సైకిల్ పోటీలలో నేతావత్ సంజన 4 వ స్థానం, ఐదు కిలోమీటర్ల పోటీలలో తేజశ్రీ 5వస్తానం, శివాని 6వ స్థానం, హారిక 7వ స్థానం, అలాగే వరుసగా గౌతమి, కావేరి, నందిని, ప్రణవి, స్వాతి, చైతన్యశ్రీ, శ్రీ వర్షిని ,కీర్తన, ప్రతిభ కనబరిచి మెడల్స్, ప్రశంసా పత్రాలు పొందినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రేవతి, వైస్ ప్రిన్సిపల్ అపరంజి , పిడి అవంతి తెలిపారు.రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలలో నైపుణ్యతను ప్రదర్శించిన సైకిల్ రైడర్స్ ను అందుకు కృషి చేసిన పిడి అవంతిని ఈ నెల 5న పాఠశాలలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేసి, ఘనంగా సన్మానించి అభినందించారు.

## అనుమతి లేకుండా నడుస్తున్న పాఠశాలలపై చర్యలేవి...?

- విద్యార్థి సంఘాలు ప్రశ్నిస్తే ఎంఈఓ అదృశ్యం
- అందుబాటులో లేని మహబూబ్‌నగర్ అర్బన్ ఎంఈఓ లక్ష్మణ్ సింగ్
- కుర్చీకి వినతిపత్రం అందజేసిన విద్యార్థి సంఘం నేతలు



**మహబూబ్‌నగర్ సూర్య న్యూస్:** అనుమతులు లేకుండా మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవడంలో స్థానిక ఎంఈఓ విఫలమయ్యారని ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ పీడీఎస్యూ విద్యార్థి సంఘం నేతలు ఆరోపించారు. గురువారం స్థానిక ఎంఈఓ ఆఫీస్‌లో ఆయన కుర్చీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భరత్ పిడిఎస్యు జిల్లా కార్యదర్శి సీతారాం ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో అనుమతులు లేకుండా నడుస్తున్న ఎంఈఓ ఎంక్వయిరీ చేయడంలో లోపం ఉందని ఆరోపించారు. వెంటనే అనుమతుల్లేని పాఠశాలలపై చర్యలు తీసుకుని గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు శ్రీనాథ్ ,పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు మారుతి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు రాజు, హేమలత తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వర్ధశీ సైదులు



**అచ్చంపేట సూర్య న్యూస్ :** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి పథకాన్ని కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వర్ధ0 సైదులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అచ్చంపేట మండలం చేదురుబావి తండాలో గురువారం ఉపాధి హామీ కూలీలతో సమావేశం నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈ మధ్యకాలంలో తీసుకొచ్చిన విబిజి రాంజీ బిల్లును తక్షణమే వెనక్కి తీసుకోవాలని  కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాలలో ఎక్కువమంది మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకాన్ని నమ్ముకుని ఎంతోమంది గ్రామాలలో ఉపాధి పొందుతున్నారని వారు గుర్తు చేశారు. మహాత్మా గాంధీ పేరును తొలగిస్తూ విబిజి రాంజీ అనే పేరును పెట్టడం విడురమని వారు విమర్శించారు. అప్పటి యూపీఏ ప్రభుత్వం మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలో 2005లో యూపీఏ కాంగ్రెస్ మరియు కమ్యూనిస్టులు వల్ల వలసలు నివారించాలని ఈ పథకాన్ని శ్రీకారం చుట్టడం జరిగిందని, అలాంటి పథకాన్ని గ్రామీణ ప్రాంతంలో ఉపాధి పొందుతుంటే ఇప్పటి కేంద్ర ప్రభుత్వం వారి పొట్టగొట్టడం సరైన పద్ధతి కాదని వారు విమర్శించారు. విబిజి రాంజీ బిల్లును పార్లమెంటులో ఆమోదింప చేసుకొని గ్రామీణ కూలీలకు తీవ్ర అన్యాయం కేంద్ర ప్రభుత్వం చేసిందని వారు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం 90% నిధులు ఇవ్వవలసి ఉండగా మరియు రాష్ట్ర ప్రభుత్వం 10% నిధులు ఇవ్వడం జరుగుతుందని. కానీ ప్రస్తుతం కేంద్రం 60% రాష్ట్ర ప్రభుత్వ 40 శాతం నిధులు సమకూర్చాలని నిబంధనం పెట్టడం జరిగిందని. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిధులు లేకపోతే అట్టి ఉపాధి హామీ పథకాన్ని తొలగించాలని కుట్రతో నిబంధనలు పెట్టడం జరిగిందన్నారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కూలీల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని మరియు విబిజి రాంజీ బిల్లును తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంవత్సరానికి 200 రోజులు పనులు కల్పిస్తూ రోజుకి ?800 రూపాయలు కూలి డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు సురేష్, శ్రీను, ఉపాధి కూలీలు లక్ష్మి, చంప్లి, దేవి, రవి, అనిత, కార్య నాయక్, సురేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## కాన్షీరామ్ జయంతి సభను విజయవంతం చేయాలి

- వండలాది కార్యకర్తలు తరలి రావాలి - రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి అంతటి నాగన్న



**ఇటిక్యాల సూర్యన్యూస్:** ఈనెల 15వ తేదీన బడంగ్ పేటలో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే బహుజన రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేయాలని రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి, జోగులాంబ గద్వాల జోనల్ ఇంచార్జి అంతటి నాగన్న సూచించారు. బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాన్షీరామ్ జయంతిని పురస్కరించుకొని సభ ఉంటుందన్నారు. గురువారం ఎర్రవల్లి మండల కేంద్రంలో జిల్లా అధ్యక్షుడు గద్దెపాగ మణికుమార్ ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంతటి నాగన్న మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం అవసరమన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు పార్లమెంటు, అసెంబ్లీలో ఉండాలని కాన్షీరాం గారు 1984లో బహుజన్ సమాజ్ పార్టీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దేశంలో రాజకీయ ప్రకంపనలను సృష్టించిన కాన్షీరామ్ గారి జయంతి సందర్భంగా బడంగ్ పేటలో ఈనెల 15న భారీ బహిరంగ సభ ఉందన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా నుండి అన్ని గ్రామాల నుండి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, బహుజన మేధావులు హాజరై సభను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గద్దెపాగ మణికుమార్, గద్వాల అసెంబ్లీ అధ్యక్షులు ఆకేపోగు వెంకట్, అలంపూర్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి పరిమళ శాంతి రాజు, ఎర్రవల్లి మండల అధ్యక్షుడు ధర్మవరం రాముడు, మాజీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు, సీనియర్ నాయకులు బుచ్చన్న బుచ్చన్న, సుధాకర్, గద్వాల మండల అధ్యక్షుడు శివ ఇతరులు పాల్గొన్నారు.

## రేపటి నుంచే మండలంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

- అయిజ మండల స్థాయి అధికారుల సమావేశంలో ప్రత్యేక అధికారి రామలింగేశ్వర్ గౌడ్



**ఐజ సూర్య న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని ప్రతి గ్రామంలో ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించనున్నట్లు మండల ప్రత్యేక అధికారి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ రామలింగేశ్వర్ గౌడ్ తెలిపారు. గురువారం మధ్యాహ్నం అయిజ మండల కార్యాలయంలో ఆయన అధ్యక్షతన మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ కార్యక్రమం మార్చి 06 నుండి జూన్ 12 వరకు మండలంలోని అన్ని గ్రామాల్లో నిరంతరాయంగా కొనసాగుతుందని వివరించారు. ఈ ప్రగతి ప్రణాళిక ద్వారా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, ప్రజల నుండి నేరుగా వినతులను స్వీకరించి, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి శాఖా అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని, ముఖ్యంగా ప్రజలకు ప్రభుత్వ సేవలను చేరువ చేయడంలో ఎటువంటి జాప్యం జరగకూడదని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ , తహశీల్దార్ , మండల విద్యాశాఖ అధికారి , మండల వ్యవసాయ అధికారి , ఎస్ఐ తో పాటు ఇతర మండల స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్ జిల్లా ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ×ఎ=హా కొత్త కమిటీ ఏర్పాటు



**తెలకపల్లి సూర్య న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లాలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ (×ఎ=హా) జిల్లా కమిటీ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ వీ ణ అఫ్జల్ తెలంగాణ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆవంచ సాల్వా చారి ఆధ్వర్యంలో గురువారం రోజు హైదరాబాద్ బంజారాహిల్స్ హెడ్ ఆఫీస్ లో జిల్లా అధ్యక్షులు మంగి ఆంజనేయులు ఉపాధ్యక్షులు వర్కాల భాను ప్రకాష్ మరియు కమిటీ బాడీని ఎన్నుకోవడం జరిగింది. అనంతరం తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ వీణ అఫ్జల్  మరియు స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ అవంచ సాల్వాచారికి కొత్తగా ఏర్పాటు అయిన కమిటీ సభ్యులు హైదరాబాద్ బంజారాహిల్స్ హెడ్ ఆఫీస్ లో వీరికి శాలువాతో సత్కరించి హర్షం వ్యక్తపరిచారు మానవ హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం మరియు ప్రజల హక్కుల కోసం పనిచేయడమే ×ఎ=హా సంస్థ ప్రధాన లక్ష్యమని కమిటీ సభ్యులు అన్నారు సందర్భంగా కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులు జిల్లాలో ప్రజలకు మానవ హక్కులపై అవగాహన కల్పించడం, అన్యాయం ఎదుర్కొంటున్న వారికి సహాయం చేయడం, సమాజంలో సమానత్వం మరియు న్యాయం సాధించడానికి కృషి చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగా కొత్తగా  ఏర్పాటైన "నాగర్ కర్నూల్ జిల్లాలో మానవ హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తూ, ప్రజలకు సేవ చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని అని తెలిపారు. ఈ కార్యక్రమానికి సంస్థ సభ్యులు మరియు స్థానిక ప్రముఖులు హాజరై కొత్త కమిటీకి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ ఎండి అఫ్జల్ గారు ఆవంచ సాల్వాచారికి పర్సనల్ డైరీ జ్ఞాపకంగా అందజేశారు

## బస్సు సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన రామన్ పాడ్ గ్రామస్థులు



**మదనపురం సూర్య న్యూస్:** మదనాపురం మండలం రామన్ పాడ్ గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామ సర్పంచ్ ఆఫ్రీన్ బేగం అంజాద్ అలీ నియోజకవర్గ శాసనసభ్యులు జిఎంఆర్ ను కోరగా వారు వెంటనే వనపర్తి ఆర్టీసీ డిపో మేనేజర్ తో ఫోన్లో మాట్లాడి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించినందుకు రామన్ పాడు గ్రామ తరపున ఎమ్మెల్యే కు మరియు డిపో మేనేజర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది. గురువారం గ్రామానికి బస్సు వచ్చిన సందర్భంగా గ్రామస్తులు పాల్గొని హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామన్ పాడ్ గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ తల్లి పండుగలు



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లిమండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ఎల్లమ్మ తల్లి ఉత్సవాలు గత రెండు రోజులుగా ఘనంగా జరుగుతున్నాయి. ఈ పండుగలను శారదమ్మ నిర్వహిస్తున్నారు. గురువారం దేవాలయం నుండి బొడ్రాయి పండుగ వరకు అటు నుంచి గంగా వరకు ఎల్లమ్మ తల్లిని ఊరేగింపుగా తీసుకొని వెళ్లారు. అనంతరం అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి బొడ్రాయి దగ్గర ఉంచారు అక్కడ ఏడు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారిని ప్రతిష్టిస్తారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొమ్ము చంద్రశేఖర్, ఉప సర్పంచ్ శ్రీనివాసులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రం పూర్తి అయ్యేనా రోగులకు సేవలు అందేనా



**తెలకపల్లి సూర్య న్యూస :** తెలకపల్లిమండలంలోని రాకొండ గ్రామంలో రూ. 40 లక్షలు వెచ్చించి చేపట్టిన పల్లె దవఖాన నిర్మాణం పూర్తి అయ్యేనా రోగులకు సరైన వైద్య సేవలు అందేనా అంటూ గ్రామస్తులు, రోగులు వాపోతున్నారు రెండేళ్లుగా కేంద్రంపనులుపూర్తి చేయకుండా వదిలేయడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు ఇప్పటికైనా కేంద్రం పనులు పూర్తి చేసి తగిన సేవల ద్వారా రోగులను ఆదుకోవాలని అధికారులను కోరుతున్నారు

## పీసీసీ సభ్యుడు అయిల శ్రీనివాస్ గౌడ్ కు కార్పొరేషన్ చైర్మన్ ఇవ్వాలి

### - కల్వకుర్తి గౌడ యువజన సంఘం నాయకుడు గుండె విక్రమ్ గౌడ్



**చారకొండ, సూర్యన్యూస్:** ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ పట్ల విధేయతగా ఉంటూ సేవ చేస్తున్న కల్వకుర్తి నియోజకవర్గ సీనియర్ నాయకుడు పీసీసీ కార్యవర్గ సభ్యుడు అయిల శ్రీనివాస్ గౌడ్ కు రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ గా నియమించాలని కల్వకుర్తి గౌడ యువజన సంఘం నాయకుడు గుండె విక్రమ్ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీలో అవకాశాలు వచ్చినా, రాకున్నా కష్ట కాలంలో పార్టీకి అండగా ఉంటూ అహర్నిశలు కృషి చేస్తున్న శ్రీనివాస్ గౌడ్ సేవలను గుర్తించి కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి లకు విజ్ఞప్తి చేశారు.

## రంజాన్ పండుగ శాంతియుతంగా జరుపుకోవాలి

### - పీస్ కమిటీ సమావేశంలో ఎస్సై వెంకటేశ్వర్ గౌడ్



**లింగాల, సూర్యన్యూస్:** రంజాన్ పండుగను శాంతియుతంగా సౌహార్ద వాతావరణంలో జరుపుకోవాలని ఎస్.ఐ ఏ.వెంకటేశ్వర్ గౌడ్ సూచించారు. గురువారం లింగాల పోలీస్ స్టేషన్లో ఎస్సై ఆధ్వర్యంలో రంజాన్ పండుగ శాంతియుతంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో లింగాల మండలంలోని ముస్లిం సోదరులు, మత పెద్దలు మరియు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవం మరియు సహకారంతో ఉండాలని సూచించారు. మసీదులకు వెళ్లే సమయంలో ట్రాఫిక్ నియమాలు పాటించాలని, పబ్లిక్ ప్రాపర్టీకి ఎలాంటి నష్టం కలిగించరాదని తెలిపారు. సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు, వదంతులు వ్యాప్తి చేయకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అలాగే పండుగ కార్యక్రమాలు ప్రశాంతంగా జరిగేలా యువకులు, గ్రామ పెద్దలు పోలీసులకు సహకరించాలని కోరారు. అనుమానాస్పద ఘటనలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమావేశంలో పాల్గొన్న మత పెద్దలు మరియు గ్రామస్తులు పోలీసులకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

## ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న



**ఐజ సూర్యన్యూస్:** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా శాసన మండలి సభ్యులు చల్లా వెంకటరామిరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని అయిజ మాజీ మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న శుభాకాంక్షలు తెలిపారు. గురువారం కర్నూలులోని ఎమ్మెల్సీ స్వగృహంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేశారు. ఈ సందర్భంగా చల్లా వెంకటరామిరెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు షెడ్రెక్, నరసన్న, బజారి, యుగేందర్ మరియు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్సీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ



**ఖిల్లాగణపురం సూర్యన్యూస్:** మరుగుదొడ్ల నిర్మాణానికి ఓ స్వచ్ఛంద సంస్థ భూమి పూజ చేసినట్లు మండలంలోని మామిడిమాడ గ్రామ సర్పంచ్ బాల్ లింగం గురువారం తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికలకు మరుగుదొడ్ల సమస్య ఉందని గుర్తించిన సొసైటి ఫర్ రూరల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సంస్థ ముందుకు వచ్చి రూ. 4లక్షలతో మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ కో-ఆర్డినేటర్ ఇందిరా భారతి మాట్లాడుతూ బాలికల ఆత్మ గౌరవాన్ని కాపాడేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెన్నప్ప, ఉప సర్పంచ్ భద్రయ్య, ఏఈ సురేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భాజాపా ఎస్టీ మోర్చ జిల్లా అధ్యక్షునిగా రవినాయక్



**ఖిల్లాగణపురం సూర్యన్యూస్:** భాజపా ఎస్టీ మోర్చ వనపర్తి జిల్లా అధ్యక్షునిగా ఖిల్లా గణపురం మండలానికి చెందిన రవి నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వనపర్తి భాజపా జిల్లా అధ్యక్షుడు నారాయణ, భాజపా రాష్ట్ర నాయకులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి లు గురువారం తెలిపారు. భారతీయ జనతా పార్టీకి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. మండల స్థాయిలో నెలకొన్న వివిధ తండాల లో భాజపా పట్టిష్టతకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రెండవసారి ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన కేతావత్ రవి నాయక్ ను జిల్లా భాజాప నాయకులు ప్రశంస పత్రాన్ని అందించి సన్మానించారు. ఖిల్లాగణపురం భాజపా మండల అధ్యక్షుడు బుచ్చిబాబు గౌడ్, ఆపార్టీ జిల్లానాయకులు పాల్గొన్నారు.

## ఇసుక టిప్పర్ పట్టుకున్న పోలీసులు : ఎస్సై బి నరేష్



**తెలకపల్లి సూర్య న్యూస్ :** అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు ఎస్ఐ బి. నరేష్ తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 4న రాత్రి ఒకటిన్నర గంటల సమయంలో బ్లూ కోల్ట్ సిబ్బంది బైక్ పై గౌరారం వెళ్తుండగా గౌరారం గేటు వద్ద ఎదురైనా ఇసుక టిప్పర్‌ను ఆపి విచారించారు శాయిన్‌పల్లి గ్రామానికి చెందిన టిప్పర్ డ్రైవర్ గౌని అర్జున్ గౌడ్ అనుమతి లేకుండా నడిగడ్డ దగ్గర దుందుభి వాగు నుంచి దొంగతనంగా ఇసుక నింపుకొని నాగర్ కర్నూల్ వెళ్తున్నట్టు తెలుసుకున్నారు, దాంతో టిప్పర్ పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ పేర్కొన్నారు

## అంగ రంగా వైభవంగ రాకమయ్యా స్వామి రథోత్సవం

### - గట్టి బందోబస్తుతో ఎస్సై వెంకటేష్



**హన్వాడ సూర్య న్యూస్:** మండలవరిధిలోని మాదారం గ్రామంలో అంగరంగ రాకమయ్యా స్వామి రథోత్సవం బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రచారం చేశారు ముఖ్యంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవస్థానం దగ్గర కార్యక్రమం వైభవంగా నిర్వహించారు అంతకుముందు స్వామివారి పల్లకి శివ కళ్యాణ సేవ నిర్వహించారు అనంతరం రాత్రి తిరుమల స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు సర్పంచులు ఎంపిటిసిలు మాజీ ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు ఇతరులు పాల్గొన్నారు వారితోపాటు వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అంగరంగ వైభవంగా స్వామివారి రథోత్సవం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు అలాగే గురువారం ప్రజలు స్వామివారి కల్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అంబులెన్స్‌లో ప్రసవం - తల్లీబిడ్డా క్షేమం



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండలంలోని లోకేరేవు గ్రామానికి చెందిన సుజాత అనే మహిళ గురువారం ఉదయం పురిటి నొప్పులతో బాధపడు తుండగా కుటుంబ సభ్యులు నవాబుపేట హాస్పిటల్‌కు తీసుకెళ్తుండగా మార్గమధ్యలోనే సుజాత అంబులెన్స్‌లో (108)నే పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది.సుజాతకు కుటుంబ సభ్యులు 108 సిబ్బంది లక్ష్మణ్, మహమూద్ ఆమెకు ప్రసవం చేశారు.ప్రస్తుతం నవాబుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తల్లీబిడ్డా క్షేమంగా ఉన్నారు. సకాలంలో స్పందించి కాన్పు చేసిన ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందిని పలువురు అభినందించారు.

## వెట్టి చాకిరి కార్మికులను స్వగ్రా మాలకు తరలింపు



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లి సమీపంలో ఓ బొగ్గుబట్టి కేంద్రంలో పనిచేస్తున్న ప్రకాశం జిల్లా కార్మికులకు వెట్టి చాకిరీ నుంచి విముక్తి కల్పించి గురువారం స్వగ్రామాలకు పంపించినట్లు అధికారులు పేర్కొన్నారు ఒంగోలు గుంటూరు జిల్లాలకు చెందిన 29మంది కార్మికులు 5 ఏళ్లుగా బొగ్గుబట్టిలో వెట్టి చాకిరి చేస్తున్నట్లు ఆరోపణలు రావడంతో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఆర్డీవో సురేష్ పర్యవేక్షణలో విచారించి విముక్తి కల్పించిన పత్రాలు అందజేశారు అనంతరం వారిని ప్రత్యేక వాహనంలో స్వగ్రామాలకు తరలించినట్లు తాసిల్దార్ విజయ్ కుమార్ ఎస్ఐ బి నరేష్ డిప్యూటీ తాసిల్దార్ పట్టాభి ఆర్ఐ రామస్వామితెలిపారు

## స్పందించిన దగ్గరఅధికారులు ట్రాన్స్ఫార్మర్‌కు మరమ్మతులు



**తెలకపల్లిసూర్య న్యూస్:** మండలవరిధిలోని రామ్‌రెడ్డిపల్లి గ్రామంలో ప్రమాదకరంగా మారిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ శీర్షికన సూర్య దినపత్రికలో 5నవార్త రావడంతో వెంటనే విద్యుత్ అధికారులు స్పందించారు ట్రాన్స్ఫార్మర్ వద్ద దిమ్మెను నిర్మించి కంచె ఏర్పాటు పనులుచేపట్టారు లైన్మెన్ వెంకటయ్య ఆధ్వర్యంలో ట్రాన్స్ఫార్మర్ మరమ్మతులు నిర్వహిస్తున్నారు ఈ విషయమే గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# నిరుపేదలకు సొంతింటి కళ నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## - ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**అచ్చంపేట,సూర్య టౌన్, న్యూస్:** నిరుపేదలకు సొంత ఇంటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. గురువారం అచ్చం పేట మండలంలోని నడింపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందుతాయని వారు సూచించారు. లబ్ధిదారురులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రతీ పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అర్హులు అయిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, మండల పార్టీ అధ్యక్షులు విజయ డైరీ చైర్మన్ నర్సయ్య యాదవ్, మాజీ ఎంపీపీ రామనాథం, స్థానిక నాయకులు అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఇటిక్యాల స్టేషన్ దెగ్గర తుంగభద్ర రైలును ఆపండి

## - రైల్వే అధికారులు దృష్టికు తీసుకవెలుతాను పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ



**ఇటిక్యాల సూర్య న్యూస్:** ఇటిక్యాల మండలం ఇటిక్యాల రైలు వే స్టేషన్ లో తుంగభద్ర ఎక్స్ప్రెస్ రైలు నిలుపుదల గురుంచి ఉమ్మడి ఇటిక్యాల గ్రామప్రజలు అందరి తరుపున మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణమ్మ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు రామచంద్ర రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కేకే రెడ్డి బీజేపీ ఉమ్మడి మాడలాల అధ్యక్షులు జగదీశ్ రెడ్డి, అబ్దుల్లా కిషోర్, తిమ్మారెడి ,నాగేంద్ర, భీషన మహేష్ ,తదితరులు పాల్గొన్నారు

# నూతన రేషన్ షాపును ప్రారంభించిన గట్టు మాజీ ఎంపీపీ జె.విజయ్ కుమార్



**ధరూర్ సూర్య న్యూస్ :** గట్టు మండల పరిధిలోని ముచ్చోనిపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన రేషన్ షాపును గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ఆదేశాలతో గట్టు మాజీ ఎంపీపీ జె.విజయ్ కుమార్,గ్రామ సర్పంచ్ గోవిందమ్మ వీరాంజనేయులుతో కలిసి రిబ్బన్ కట్ చేసి రేషన్ షాపును ప్రారంభించారు. మాజీ ఎంపీపీ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ప్రభుత్వము అందించే నిత్యావసర సరుకులు సకాలంలో అందుబాటులో ఉండే విధంగా ఈ రేషన్ షాపు ఎంతో ఉపయోగపడుతుంది ఆయన తెలిపారు గతంలో నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న తుమ్మలపల్లికి వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకోవడానికి చాలా ఇబ్బందులను ఎదుర్కొన్నారని దాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులతో మాట్లాడి నూతన షాపు ఈ గ్రామంలోని ఏర్పాటు చేయడం వల్ల ప్రజలందరకు ఉపయోగపడుతుందన్నారు. అదేవిధంగా ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ సహకరిస్తానని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోవిందమ్మ, పంచాయతీ కార్యదర్శి మానస,మాజీ సర్పంచ్ నర్సింలు, మాజీ సింగల్ విండో చైర్మన్ నరసన్న,గ్రామ పెద్దలు, గోపాల్ రెడ్డి, హనుమంతు, కర్రెప్ప, సోమశేఖర్, ఆంజనేయులు, ప్రసాద్, వీరేష్,నరసింహులు, శేఖర్ గౌడ్, డీలర్ మధుసూదన్ గౌడ్, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ప్రత్యేక వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

## - పదర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ విష్ణు





**పదర. సూర్య న్యూస్:** పదర మండల కేంద్రంలో పరిధిలోని వంకేశ్వరం. గ్రామాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ. ఐటీడీఏ సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో బిపి. షుగర్ పరీక్షలతోపాటు 105 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పదర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ విష్ణు మాట్లాడుతూ ఆదివాసి గిరిజన చెంచుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరాలను అన్ని వయసుల వాళ్ళు వచ్చి ఆరోగ్య పరీక్షలు చేయించుకుని ఈ వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. వైద్య పరీక్షలు చేయించుకోవడం వల్ల వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించి చికిత్స చేయడం ద్వారా వ్యాధులను సులభంగా తగ్గించవచ్చని ఆయన సూచించారు. ముఖ్యంగా గర్భవతులు పౌష్టికాహారం పై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రతిరోజు ఆకుకూరలు తమ ఆహారంలో ఒక భాగంగా చేసుకోవడం ద్వారా గర్భవతులలో రక్తహీనతను అరికట్టడం ద్వారా సురక్షిత మాతృత్వం పొంది తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని డాక్టర్ విష్ణు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఎం జన్మ మెడికల్ ఆఫీసర్ సుదీప్తి. అచ్చంపేట డివిజన్ ఉప మలేరియా అధికారి బిక్కులాల్. పదర ఉప సర్పంచ్ రమేష్. వంకేశ్వరం ఉప సర్పంచ్ జయలక్ష్మి. హెల్త్ అసిస్టెంట్లు మల్లయ్య. మురళీధర్ రావు. కృష్ణ. పార్వతమ్మ. ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శులు పోలీసులకు సహకరించాలి : ఎస్సై శేఖర్

## - మండలస్థాయి సమావేశంలో ప్రజా పాలన. ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టాలి



**సూర్య ఉండవల్లిన్యూస్ :** గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో సమస్యల పై పోలీసులకు సహకరించాలని ఉండవెల్లి ఎస్సై శేఖర్ అన్నారు. గురువారం ఉండవెల్లి మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. మండల అభివృద్ధి అధికారి జైపాల్ రెడ్డి అధ్యక్షతన ఇట్టి సమావేశాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శేఖర్ మాట్లాడుతూ. గ్రామంలోనే లా అండ్ ఆర్డర్ చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని స్థానిక అధికారులకు హెచ్చరించారు. చదువుకున్న మీరే సమస్య ఉన్నప్పుడు అధైర్య పడితే ఎలాగని వారు ప్రశ్నించారు. గ్రామాల్లో సమస్యలు ఉన్నప్పుడు స్థానిక అధికారులు సమాచార అందివాల్సిన బాధ్యత ఉంటుందని వారు తెలిపారు. పంచాయతీ ఆక్ట్ చట్టంలో కూడా ఉన్నదని వారు గుర్తు చేశారు. ప్రతి సమస్యను మానవతా దృక్పథంతో పరిశీలించాలని వారు కోరారు. మండల విద్యాధికారి మేరమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అపరిశుభ్రత దర్శనమిస్తున్నాయని. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ పరిశుద్ధ కార్మికుల ద్వారా పరిశుభ్రత కు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ప్రభుత్వ పాఠశాలను పర్యవేక్షణ చేసి మధ్యాహ్న భోజనాలు పరిశీలించాలని ఏమైనా లోపాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వారు సూచించారు. ఆధార్ కార్డు ఐడి లో విద్యార్థులు నమోదు చేసుకోవడంలో జిల్లాలో చివరి స్థానంలో ఉన్నట్లు ఆ విషయంపై తాసిల్దారు ధరణి షా స్పందించి ఆధార్ కార్డు నమోదు తప్పులు సరి చేయడానికి పూర్తిస్థాయిలో నివేదిక ఇవ్వండి త్వరలో పూర్తి చేస్తారని వారు హామీ ఇచ్చారు. వ్యవసాయ అధికారి అనిత రెడ్డి మాట్లాడుతూ. రైతు వేదికలు గ్రామాల్లో అపరిశుభ్రత దర్శనమిస్తున్నాయని. పంచాయతీ పరిధిలో నుంచి శుభ్రతకు పంచాయతీ కార్యదర్శి చర్యలు తీసుకోవాలని ఉన్నతాధిగా అధికారుల ఆదేశాల మేరకు నిర్ణయించడం జరిగిందని వారు తెలిపారు. లోనే ఫార్మేషన్ రిజిస్ట్రేషన్ ప్రతి రైతు నమో చేసుకోవాలని. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని వాడు కోరారు. ఉపాధి హామీ లో ఫీల్డ్ అసిస్టెంట్ లేని దగ్గర పంచాయతీ కార్యదర్శులకు పని భారం పెరుగుతుందని. విధి నిర్వహణలో లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తపరిచారు. 12 రోజుల తర్వాత ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పై జిల్లా కలెక్టర్లతో సమావేశం ఉంటుందని. పర్యవేక్షణ అధికారులుగా రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు ఉన్నట్లు వారు తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలో శుక్రవారం నాడుసర్పంచ్ ఆధ్వర్యంలో సమావేశ నిర్మించుకొని ప్రణాళిక రూపొందించుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని మండల అభివృద్ధి అధికారి విజయ ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి ఎండి ఖాజమైనుద్దీన్ తిరుపతయ్య ఉపాధి హామీ ఈసీ సౌజన్య టెక్నికల్ సిబ్బంది అంగన్వాడి వర్కర్స్. పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టుబడిన ఇసుక ట్రాక్టర్లు



**వీపనగండ్ల సూర్య న్యూస్ :** వీపనగండ్ల మండల పరిధిలోని తుముకుంట వాగులో ఇసుక మాఫియా చాలా జోరుగా అక్రమలు చేస్తున్న విషయాన్ని స్థానిక పోలీసులు అప్రమత్తమై చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పోలీసులు పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించిన ఘటన వీపనగండ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.స్థానిక ఎస్సై కె. రాణి తెలిపిన వివరాల ప్రకారం, మండలంలోని తూముకుంట వాగు నుంచి రాత్రి సమయంలో అదే గ్రామానికి చెందిన సుమారు తొమ్మిది ట్రాక్టర్లు అక్రమంగా ఇసుక రవాణా చేసినట్టు సమాచారం అందింది.ఈ సమాచారంపై ఎస్సై ఖ. రాణి స్పందించిన తన సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకుని అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఒక ట్రాక్టర్ తో పాటు, ఇసుకను నింపుకోవడానికి వచ్చిన ఎనిమిది ట్రాక్టర్లను అడ్డుకుని పట్టుకున్నారు. పట్టుబడిన ట్రాక్టర్లను వీపనగండ్ల పోలీస్ స్టేషన్‌కు తరలించి, సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఎస్సై కె. రాణి తెలిపారు. అక్రమ ఇసుక రవాణా, తవ్వకాలు చేపట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, రాజాపూర్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి ప్రతినిధి, వనపర్తి, వనపర్తి టౌన్, వనపర్తి రూరల్, పాన్‌గల్
నాగర్‌కర్నూల్ జిల్లా : అచ్చంపేట రూరల్, బల్మూర్, మన్ననూర్, అమ్రాబాద్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా : గద్వాల ప్రతినిధి, గద్వాల టౌన్, ఎర్రవల్లి చౌరస్తా, వడ్డేపల్లి, మానోపాడు, గట్టు
నారాయణపేట్ జిల్లా : నారాయణపేట రూరల్, కొత్తపల్లి, ఊట్కూర్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757